శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అంబరాన్నంటిన దీపావళి సంబరాలు







**నెల్లూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలో దీపావళి సంబరాలు అంరాన న్నంటాయి. సోమవారం వాడవాడలా ప్రజలు దీపాలను వెలిగించి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. చిన్నా పెద్దా తేడాలేకుండా కులమతాలకు అతీతంగా దీపావళి వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఇళ్ళ ముంగిళ్ళలో దీపాలు వెలిగించి టపాకాయలు కాల్చుకున్నారు. ఈఏడాది దీపావళి సందర్బంగా స్ధానిక విఆర్ కళాశాల మైదానం, వైఎంసి మైధానంతోపాటు పలు ప్రాంతాలలో టపాకాయల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. గతేడికంటే ధరలు అధికంగా ఉన్నప్పటికి ప్రజలు పెద్ద ఎత్తున టపాకాయలను కొనుగోలు చేశారు. సాయంత్రం భాణసంచా పేలుళ్ళతో నగరం మారుమ్రోగింది.

## ఖరారయిన సీఎం జిల్లా పర్యటన



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 25 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన ఖరారయింది. గురువారం ఉదయం 9.30 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టు నుండి బయల్దేరే సీఎం ఉదయం 10.55 గంటలకు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టుకు చేరుకుంటారు. 11.10 గంటల నుండి 1.10 గంటల వరకు ఆయన నేలటూరులోని ఏపిజెన్‌కో ప్రాజెక్ట్‌లో మూడవ యూనిట్‌ను జాతికి అంకితం చేస్తారు. అనంతరం అక్కడ జరిగే బహిరంగసభలో ప్రసంగించే ముఖ్యమంత్రి మధ్యాహ్నం 1.35 గంటలకు బయల్దేరి 3.30 గంటలకు తిరిగి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం చేరుకుంటారు.

# తుదిదశకు చేరుకున్న సీఎం పర్యటనా ఏర్పాట్లు







**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 25 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన నేలటూరులోని ఏపిజెన్‌కో ధర్మల్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన సీఎం బహిరంగసభ ఏర్పాట్లను ఎమ్మెల్సీ-సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ తలశిల రఘురామ్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు, ఎస్పీ విజయారావు, జేసీ రోణంకి కూర్మనాధ్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం ముఖ్యమంత్రి నేలటూరులోని శ్రీదామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్‌స్టేషన్ మూడవయూనిట్‌ను జాతికి అంకితం చేస్తారన్నారు. అనంతరం బహిరంగసభలో పాల్గొనే వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ముత్తుకూరు మండలవాసులకు సంబంధించి సుదీర్ఘంగా పెండింగ్‌లో వున్న నాన్‌ఫిషర్‌మెన్ ప్యాకేజీని బటన్‌నొక్కి వారి ఖాతాలలో జమ చేస్తారన్నారు. అనంతరం మినీ ఫిషింగ్‌హార్బర్ నిర్మాణానికి శంకుస్దాపన చేస్తారన్న కాకాణి తాను ఇచ్చిన హామీలనే కాకుండా ఎమ్మెల్యేలు ఇచ్చిన హామీలను కూడా నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ సంపూర్ణంగా అమలుచేసి జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రికి ఘనస్వాగతం పలికేందుకు ముత్తుకూరు మండల ప్రజలు సిద్దంగా వుండాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. కాగా ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఏఎస్పీలు హిమవతి, చౌడేశ్వరి, శ్రీనివాసరావు, నుడా వైస్‌ఛైర్మన్ బాపిరెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, డీటీసీ చందర్, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డిపిఓ ధనలక్ష్మి, ఏపిఎంఐపీ పీడీ శ్రీనివాసరావు, ఉద్యానశాఖ ఏడి సుబ్బారెడ్డి, డిఎఫ్ఓ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, జలవనరులశాఖ ఎస్ఈ కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వవ్వేరు బ్యాంకులో ముమ్మర తనిఖీలు



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని వవ్వేరు బ్యాంకులో మంగళవారం అధికారులు తనిఖీలు చేశారు. ఇటీవల వవ్వేరు బ్యాంకులో 2 కోట్లా 7 లక్షలు గోల్‌మాల్ అయిందన్న వార్తలు రావడంతో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారు. రెండు రోజుల తరువాత పూర్తి స్దాయిలో వివరాలు తెలియజేస్తామని అధికారులు విలేఖర్లకు తెలిపారు. అధికారులు బంగారు నిలువలు మొత్తం పరిశీలిస్తున్నాట్లు తెలిపారు. అలాగే రుణాలు ,క్యాష్ మొత్తం పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

## ఆధార్ నవీకరణ చేసుకోవాలి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 25 ప్రభాతవార్త** పదేళ్ల క్రిందట ఆధార్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆ కార్డును నవీకరణ (అప్‌డేట్) చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2010-2016 మధ్యకాలంలో ఆధార్‌కార్డు పొందిన వారు...ఆధార్‌కార్డు పొంది మధ్యలో ఎటువంటి పేరు..చిరునామా తదితర మార్పులు ఏమీ చేసుకోనివారు తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డు నవీకరణ చేసుకోవాలన్నారు. ఇందుకోం పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలోని సచివాలయాలలో, పాఠశాలల్లో ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్న కలెక్టర్ ఈ అవకాశం అక్టోబర్, నవంబర్ నెలల్లోనే వుంటుందన్నారు. ఆధార్‌కార్డు అప్‌డేట్ చేసుకొనేందుకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఒరిజనల్ ఆధార్‌కార్డును ఆయా కేంద్రాలకు తీసుకువెల్లాలని సూచించారు.

## 24నుంచి ఆధార్ సేవలు

**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** ఈ నెల 24 నుంచి 31 వరకు వలేటివారిపాలెంలోని సచివాలయంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయని ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. ఆధార్‌కార్డులో చేర్పులు మార్పులు, ఫోన్ నంబరు లింక్‌చేయడం, అప్‌డేట్ చేయడం తదితర సౌకర్యాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# సీఎం పర్యటన నేపధ్యంలో పటిష్టమైన భధ్రత



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 25 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈనెల 27న జిల్లా పర్యటనకు వస్తున్న నేపధ్యంలో పటిష్టమైన భధ్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని ముత్తుకూరు మండలంలోగల నేలటూరులోని ఏపిజెన్‌కో శ్రీదామోదరం సంజీవయయ విద్యుత్‌కేంద్రం మూడవ దశను ముఖ్యమంత్రి ఈనెల 27న జాతికి అంకితం చేయనున్న దృష్ట్యా మంగళవారం సాయంత్రం అందుకు సంబందించిన ముందస్తు భధ్రతా సమన్వయం (అడ్వాన్స్ సెక్యూరిటీ లైజాన్) ఏర్పాట్లను కలెక్టర్ ఏపిజెన్‌కో మేనేజింగ్ డైరక్టర్ అయిన బీ.శ్రీధర్, జిల్లా ఎస్పీ విజయరావులతో కలిసి పరిశీలించారు. హెలీప్యాడ్, ఏపిజెన్‌కో పైలాన్, బహిరంగసభా వేదికలను ఈ సందర్బంగా పరిశీలించిన కలెక్టర్ ఆయా ప్రాంతాలలో భధ్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, ఏపిజెన్‌కో రాష్ట్ర డైరక్టర్ టి.చంద్రశేఖర్‌రాజు, ఏఎస్పీలు హిమవతి, చౌడేశ్వరి, ఏపిజెన్‌కో సీఈ టి.నాగరాజు, ఎస్‌బీ డిఎస్పీ ప్రసాద్, నుడా వైస్‌ఛైర్మన్ బాపిరెడ్డి, నెల్లూరు ఆర్‌డిఓ మలోల, డీటీసీ చందర్, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, జెడ్పీ సీఈఓ చిరంజీవి, డిపిఓ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ సక్రమంగా లేకుంటే చర్యలు తప్పవు



**కలువాయి అక్టోబర్ 25 ప్రభాతవార్త** కలువాయి మండలంలో అంగన్‌వాడీ సెంటర్ల నిర్వహణ సక్రమంగాలేదని ,సూపర్‌వైజర్ల పర్యవేక్షణ కొరవడందని జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి సర్వసభ్యసమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విదితమే . ఈ విషమై సందించిన పొదలకూరు ఇన్‌చార్జి సిడిపిఓ అన్నపూర్ణమ్మ అంగన్‌వాడీ సెంటర్లు పరిశీలించారు. పొదలకూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని కలువాయి మండలంలో కనుపూరుపల్లి, చింతలాత్మకూరు ఎస్‌సి-1 అంగన్‌వాడీ కేంద్రాలను ఇన్‌చార్జి సిడిపిఓ ఎం . అన్నపూర్ణ మంగళవారం తనీఖి చేశారు. మెను ప్రకారం బాలింతలకు గర్భిణీలకు ప్రీస్కూల్ పిల్లలకు ఆహారం అందించాలని నిర్వాహకులకు ఆమె హెచ్చరించారు. అదే విధంగా కేంద్రాల లోపల బయట ఆవరణాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రీస్కూల్ పిల్లల్ని పిపి-1,పిపి-2, విడివిడిగా నడపాలని లేనిచో చర్యలు తప్పవని సిడిపిఓ తెలిపారు. కేంద్రాలలో రికార్డులు తనీఖి చేశారు. సిడిపిఓతోపాటు సూపర్‌వైజర్ డి .పద్మజా వున్నారు.

## వృద్దుల ఆశ్రమంలో వస్త్రదానం



**కలువాయి అక్టోబర్ 25 ప్రభాతవార్త** కలువాయిలోని ఆర్యదైనాంద వృద్దుల ఆశ్రమంలో మంగళవారం వస్త్రదానం తోపాటు ఆహారపదార్దాలను నిర్వాహకులు అందజేశారు. కలువాయికి చెందిన చల్లా రమణారెడ్డి జ్ఞాపకార్ధం వారి కుటుంబసభ్యులు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో చల్లా రిషిరెడ్డి,పార్లపల్లి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం






**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** అన్ని దానాలకన్నా రక్తదానం ప్రాణదానంతో సమానమని, అన్ని దానాలలో చాలా ప్రధానమైనదని జిల్లా ఎస్పీ విజయరావు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా ఎస్పీ వవిజయరావు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్త సేకరణను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేశారు. సమాజం కోసం వారు, వారి కుటుంబాల త్యాగాలు ఎన్నటికీ మరువరానివని కొనియాడారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1000 యూనిట్‌ల రక్త సేకరణ చేశామని తెలిపారు. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు నిరంతరం నిస్వార్థంగా విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది త్యాగ గుణం, దృఢ సంకల్పంతో రక్తదానం చేయడం అభినందనీయమని, నిస్వార్థంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది అధికారులకు, యువకులకు, ఆటో డ్రైవర్లకు పలు కళాశాలల విద్యార్థులకు జిల్లా పోలీసు శాఖ తరపున అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. రక్తదానం విషయంలో అపోహాలు వద్దు, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణదాతలు అవుతారన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సబ్ డివిజన్ల పరిధిలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకరమైన వ్యాధులు, ఇతర ఆపద సమయాలలో రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారని వివరించారు. అటువంటి వారికి మనం రక్తం ఇస్తే వారికి మరో జన్మ ఇచ్చినట్లే అని, మానవ సేవే మాధవసేవగా ప్రతి ఒక్కరు భావించాలని, రక్తం దానముకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహణ, పోలీసు వాయిద్య బృందాల ప్రదర్శనలు, 28న చర్చా వేదికలు, వక్తృత్వ పోటీలు, 29 వైద్య శిబిరాలు ఏర్పాటు, 31న ఏక్తా దివాస్ సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు.







పాక్షిక సూర్యగ్రహణం మంగళవారం సాయంత్రం5.11 నుంచి 6.27 వరకు సంభవించింది. సూర్యగ్రహణం నెల్లూరు జిల్లాలోనూ కనిపించింది. ఈ సందర్భంగా ఉదయాన్నే జిల్లావ్యాప్తంగా అన్ని ఆలయాలు మూసివేశారు. గ్రహణం అనంతరం ఆలయాలు తెరుచుకున్నాయి. సంప్రోక్షణ నిర్వహించి ప్రత్యేకపూజలు అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఫోటోలు: నందా మాల్యాద్రి

## కరేడులో గడపగడపకు మన ప్రభుత్వం



**ఉలవపాడు, అక్టోబరు 25,ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కరేడు సచివాలయం-3 పరిధిలో అలగాయపాలెం, బట్ట సోమయ్యపాలెం, టెంకాయచెట్ల పాలెం గ్రామాల్లో మంగళవారం నాడు కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి వివరించారు. అదే విధంగా అర్హత ఉండి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే పరిశీలించి అందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంల ఎంపీపీ వాయిల మస్తానమ్మ, జడ్పీటీసీ చేవూరి అరుణ, వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజుల్, కరేడు పంచాయతీ సర్పంచ్ చేవూరి వెంకటేశ్వర్లు, కోఆప్షన్ నెంబరు ఎస్‌కే ఖాదర్‌భాభాషా, మండలంలోని ఎంపీటీసీలు, మండల స్థాయిఅధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనచోదకుడు మృతి

**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** మండలంలోని శాఖవరం-కుమ్మరిపాలెం రోడ్డులో వీఆర్‌కోట గ్రామానికి చెందిన కాటా లవకుమార్ గోగుల లక్ష్మీనారాయణలు బైక్ పోకూరు వైపు వెళ్తూ బైక్ అదుపు తప్పడంతో ప్రమాదం చోట్చుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. లక్ష్మీనారాయణ కావలి వైద్యశాలలోచికిత్స పొందుతున్నారు. లవకుమార్‌ను రిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. వీవీపాలెం ఎస్సై సుదర్శన్ కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు.

## యోగ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**వలేటివారిపాలెం అక్టోబరు 25, ప్రభాతవార్త** యోగ్ డయాగ్నసిస్ కేంద్రం హైదరాబాద్ అధినేత మరియు పోలినేనిపాలెంకు చెందిన కంచర్ల సుధాకర్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెంలో ఈ నెల 28,29,30తేదీలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల పరిసర ప్రజలకు నిర్వహకులు విజ్ఞప్తిచేస్తున్నారు. ఇటీవల ఆయన కందుకూరులో నిర్వహించిన ఈ ఉచిత వైద్యశిబిరంలో అనేక మంది పాల్గొని వైద్యసేవలు పొందారు. ఈనేపద్యంలో పలువురు బందుమిత్రుల సూచనలు మేరకు ఆయన వలేటివారిపాలెం ప్రాంత ప్రజానీకానికి వైద్యసేవలు అందించునిమిత్తం ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వహకులు తెలిపారు.

## తాళ్ళపాళెంలో జగనన్న బాదుడే,బాదుడు



**కావలి,రూరల్,అక్లోబర్25,ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీలో మంగళవారం తెలుగుదేశంపార్టీ ఆద్వర్యంలో జగనన్న బాగుడే,బాదుగు కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా కావలి నియోజకవర్గ టి.డి.పి ఇన్‌చార్జ్ మాలేపాటి.సుబ్బానాయుడు హాజరయ్యారు గ్రామస్తులు బారీ బాణాసంచాపేలుస్తూ వారిని ఆహ్వానించి ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈసందర్బంగా మాలేపాటి మాట్లాడుతూ వై.సి.పి అధికారంలోకివచ్చాక ఎన్నడూలేని విధంగా ఎన్నో దుర్మార్గాలు చేస్తున్నారని ముఖ్యంగా రైతులు దళారుల చేతుల్లో నిలువు దోపిడి అవుతున్నారన్నారు. రోడ్లు విషయానికొస్తే రాష్ట్రంలో ఎక్కడకూడా గంపెడు మట్టి పోసిన దాఖలాలు వేవని మండిపడ్డారు. గతంలో ఈపంచాయతీలో రోడ్లు, కాలువలు, ఎల్.ఇ.డిలైట్లు ఏఅభివృద్ధి జరిగినా అది తెలుగుదేశం హయాంలోనే జరిగిందని వివరించారు. వై.సి.పి ప్రభుత్వంలో ప్రజలకు ఒరిగిందేమీలేదని తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం గాలుపు ఖాయమని దీమా వ్యక్తంచేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి వై.పి.పి ప్రభుత్వంలో మద్యతరగతి వారు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ కరపత్రాలను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కావలి రూరల్ మండలం టి.డి.పి అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ,ప్రధానకార్యదర్శి ఉప్పాల వెంకట్రావు,నాయకులు కోసూరి వెంక టేశ్వర్లు ,మక్కి.శ్రీహరి,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా యానాదులకు ఇళ్ళు నిర్మించాలి



**జలదంకి,అక్టోబర్25,ప్రభాతవార్త:** స్తానిక తూర్పు దొరువుకట్ట వద్దున ఎదుగూ బొదుగు లేకుండా జీవనం సాగిస్తున్న మాగుంట. సుబ్బరామిరెడ్డి గిరిజన కాలనీ వాసులైన చల్లా యానాదులకు స్తలాలు మంజూరు చేసి నేటికి ఇళ్ళు కట్టించక పోవడం వల్ల దుర్బర జీవనం గడుపుతున్నారని వారికి వెంటనే పక్కాఇళ్ళు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నేత వేలమూరి.శివశేఖర్‌రెడ్డి కోరారు. మంగళవారం కావలి డివిజన్ అభివృద్ది అధికారి కనకదుర్గాభవాని జలదంకికి విచ్చేశారు. ఈసందర్బంగా వేలమూరి ఎం.పి.డి.ఒ కార్యాలయంలో ఆమెను కలశారు. దీనిపై వినతిపత్రం అందజేశారు. గతంలో షుమారు 30మందికి వారు నివశించే ప్రాంతంలోనేనివేశన స్తలాలు మంజూరు చేశారని చెప్పారు. అయితే అంతటితోనే చేతులు దులుపుకొని వారి బాగోగులు మరచారని ఫలితంగా గిరిజనులు ఎండకు ఎండి,వానకుతడుస్తూ చలిలో మ్రగ్గుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. వారి అవస్తలను గుర్తించి పక్కాఇళ్ళు నిర్మించి ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా వుందని కావున పరిశీలించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. అలాగే కె.యు రోడ్డుకు తూర్పువైపున వున్న వడ్డెర కాలనీ నుంచి చిప్పలేరుకు వెళ్ళే డ్రైనేజి కాలువ పూడిపోయి దుర్గంధం వెదజల్లు తుందని ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే ఆస్కారం వున్నందున పూడిక తీయించి మురుగునీరు వెళ్ళేవిధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## ఫించన్ బట్వాడా అవకతవకలపై విచారణ



**జలదంకి,అక్టోబర్25,ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదల పంచాయతీలో పింఛన్ బట్వాడా అవకతవకల అభియోగాలపై కావలి డివిజన్ అభివృద్దిఅధికారి కనకదుర్గాభవాని మంగళవారం విచారణ చేపట్టారు. సచివాలయ వెల్పేర్‌అసిస్టెంట్‌పై గతంలో ఆరోపణలు వచ్చాయి. దీనిపై కొందరు గ్రామస్తులు జిల్లా అధికారులకుఫిర్యాదుకూడా చేశారు. ఈక్రమంలో స్తానిక సచివాలయంలో గ్రామస్తులు, అబ్తిదారులను విచారించారు. ఈకార్యక్రమంలో ఆమెవెంట ఎం.పి.డి.ఒ శ్రీధర్,సోషల్ వెల్పేర్ అధికారి పెంచలయ్యలు వున్నారు.





## వేడుకగా దీపావళి సంబరాలు

















ఆకాశం మేఘావృతమై ఒక్కసారిగా నీలిరంగువర్ణంలోకి మారింది. మేఘాలకు ఆకర్షితతం అయినట్టుగా పెన్నమ్మ సైతం ఒక్కసారిగా తనరంగును మార్చుకున్నట్లుగా అదేరంగులో దర్శనమిచ్చింది. నేను సైతం అన్నట్టుగా అదే సమయంలో జలకళను సంతరించుకున్న నెల్లూరు పెన్నానది బ్రిడ్జిపై అదే రంగు రైలు వెళ్లడం.. ఇలాంటి సుందరమనోహర దశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి

## ఉదయగిరిలో పోలీస్ రక్తదానం శిబిరం



**ఉదయగిరి అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ఉదయగిరిలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజా రక్షణలో అశువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం పోలీస్ సంస్మరణ దినోత్సవ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. యువత రక్తదాన ంపై అవగాహన కలిగి ఉండాలని వీలైనంత వరకు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ గిరిబాబును ఈ సందర్భంగా ఆయన సత్కరించారు. ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు మౌళిక వసతులు కల్పించడంలో తానెప్పుడు ముందుంటానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వైద్యశాల సిబ్బంది, స్థానిక ప్రముఖులు యువకులు పాల్గోన్నారు.

## పికెపాడులో ఎర్రచెరువు వేలంపాట

**అనంతసాగరం, అక్టోబర్24, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు లోని ఎర్రచెరువుకు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నరేంద్ర తెలిపారు. నవంబరు 2వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు గ్రామ సచివాలయంలో వేలం పాట జరుగుతుందని ఆయన తెలిపారు. ఈవేలంపాటలో పాల్గొనేవారు 1,75,000రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఆయన తెలిపారు.

## బుల్లెట్ మెకానికులకు శిక్షణ



**వెంకటాచలం అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రాజ్‌కమల్ ఆటో మొబైల్స్ సహకారంతో విజయవాడకు చెందిన సైబర్ ఆటో మొబైల్స్ ఆద్వర్యంలో బుల్లెట్ మెకానికులకు శిక్షణ కార్యక్రము నిర్వహించారు. బిఎస్ 6, బుల్లెట్ మోటర్ బైక్ వాహనాలపై రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీ ఇంజనీర్లు మెకానికులకు అవగాహన కల్పించారు. రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీ ఇంజనీర్లు సైబర్ రాజ్‌కమల్ ఆటో మొబైల్స్ ప్రతి నిదులకు టూ వీలర్ మెకానిక్స్ వేల్పేర్ అసోషియేషన్ జిల్లా యూనియన్ ఆద్వర్యంలో శాలువతో సన్మానం నిర్వహించారు. ఈకార్యక్రములో యూనియన్ రాష్ట్ర ఉపాద్యక్షుడు జిల్లా అద్యక్షులు మొహమ్మద్, బదురుద్దిన్, జిల్లా సెక్రటరీ పఠాన్ జంషీద్, మునిర్‌బాషా, షేక్, భాదర్‌బాషా, సయ్యద్‌బాషా, తదితరులు పాల్గోన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో గృహోపకరణాలు దగ్ధం



**బిట్రగుంట, అక్టోబర్25, ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని రామస్వామిపాళెం గ్రామంలో షాట్ సర్క్యూటోతో సోమవారం కందుకూరి. కోటిలింగం అనే వ్యక్తికి సంబందించిన గృహంలో షుమారు 1.5 లక్షలరూపాయల విలువచేసే గృహోపకరణాలు దగ్ధమైనాయి. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే గ్రామ సర్పంచ్ గండూరి. మంజుల, వై. సి. పినేత గండూరి. శ్రీనివాసులు స్పందించి కావలి అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించడంతో పెనుప్రమాదం తప్పింది. షాట్ సర్క్యూట్ సమయంలో గృహంలో కుటుంభ సభ్యులు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

## ఆదరణ కేంద్రంలో వసతుల కల్పనకు దాతలు ముందుకురావడం హర్షణీయం



**బిట్రగంట, అక్టోబర్25, ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రానికి దాతలు సహకరించి వసతులు కల్పించడం ఎంతైనా అభినందనీయమని కావలి రూరల్ సి. ఐ ఎం. రాజేష్ పేర్కొన్నారు. ఆదరణ కేంద్రంలో దాత తాండ్ర సతీష్‌నాయుడు ఆద్వర్యంలో షుమారు 30వేల విలువచేసే వాటర్ ఫ్యూరిఫైర్‌ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాత తన స్నేహితులతో బోరుతోపాటు మినరల్ వాటర్ అందించేందుకు కృషిచేయడం హర్షించదగ్గ పరిణామమన్నారు. ఈకార్యక్రమంలో బిట్రగుంట ఎస్. ఐ చినబలరామయ్య, కాండ్ర. గంగినాయుడు, బాపట్ల. వెంకటపతి, పీట్ల. ప్రత్యూష్, ఆదరణకేంద్ర నిర్వాహకులు కెం. సింహాద్రిరావు దంపతులు పాల్గొన్నారు. ఆదరణకేంద్రంలో ఆనాదమహిళకు ఆశ్రయం... ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆరరణ కేంద్రంలో ఒంగోలు రైల్వేస్టేషన్‌లో మతిస్తిమితం లేకుండా తిరుగుతున్న 35 సంవత్సరాల వయస్సుకలిగిన మహిళ మరియు అనారోగ్యంతో కుటుంభసభ్యులకు దూరమైన 20సంవత్సరాల మహిళకు ఆశ్రయం కల్పించినట్లు ఆదరణకేంద్ర డైరెక్టర్ కె. సింహాద్రిరావు తెలిపాడు.

## మీటర్‌రీడర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




**బిట్రగుంట, అక్టోబర్25, ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యుత్ రీడర్ యూనియన్ సమితి పిలుపుమేరకు ఈనెల26వ తేదీన విజయవాడలో జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదంచేయాలని మీటర్‌రీడర్ అసోసియోషన్ నాయకుడు బత్తుల. రవిచంద్ర విజ్ఞప్తిచేశాడు. మండల కేంద్రమైన బోగోలులో మంగళవారం ఇందుకు సబందించిన గోడపత్రికను ఆవిష్కరిస్తూ ఆయన మాట్లాడాడు. దశాబ్దాల తరబడి మీటర్‌రీడర్లగా పనిచేస్తున్న ఏజన్సీల పేరుతో మాశ్రమను దోచుకుంటూ మేనేజ్‌మెంట్ నిరాదరణకు గురిచేస్తుందని విమర్శించారు. ఇదేపనిని ప్రభుత్వం పరిమినెంట్ ఉద్యోగులచేత పనిచేయిస్తే వారికి మాత్రం వేతనాలు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఏజన్సీలద్వారా పనిచేసేవారికి మాత్రం ఎలాంటి భద్రతలేకుండా చేయడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రలోమాడిమాండ్లను పరిశీలించా న్యాయం చేస్తామని హామీయిచ్చారని అయినా కార్యరూపం దాల్చకపోవడంతో తమ హక్కులకోసం రోడ్డెక్కాల్సిన పరిస్తితి ఏర్పడిందని ఆరోపించారు.

## అన్ని శాఖల ఉద్యోగులకు న్యాయం చేయాలి

**నెల్లూరు అక్టోబర్ 25, ప్రభాతవార్త-వైద్యం :** ప్రభుత్వ ఆదేశాలకు చేపడుతున్న రేషనలైజేషన్‌ల ప్రక్రియలో అన్ని శాఖల, అన్ని క్యాడర్ల ఉద్యోగులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా న్యాయం చేయాలని హంస జిల్లా అధ్యక్షుడు చేజర్ల. సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అందులో ప్రధానంగా హెల్త్ సూపర్‌వైజర్ మేల్ క్యాడర్‌కు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన, జిల్లా జనరల్ సెక్రెటరీ బి. కమల్‌కిరణ్‌లు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఆదాల పుట్టినరోజు వేడుకలు



**నెల్లూరురూరల్, అక్టోబరు25 ప్రభాతవార్త:** నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకరరెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం నగరంలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, నుడా ఛైర్మెన్ ముక్కాల ద్వారకానాథ్, విజయడెయిరీ ఛైర్మెన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కార్పోరేటర్ నూనె మల్లికార్జునయాదవ్, రైల్వేబోర్డు సభ్యులు స్వర్ణావెంకయ్య తదితర అధికారులు, నాయకులు, కార్యకర్తలు, బుధుమిత్రులు ఆయన్ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గ్రీటింగ్ కార్డుతో తన సందేశాన్ని పంపించారు. నగరంలోని అంధుల పాఠశాలకు లక్ష విరాళాన్ని అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. టెలికాం సభ్యులు చెన్నారెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, నాగా శ్రీనివాసులురెడ్డి, ఇక్బాల్ గజమాలతో సత్కరించారు.

## ఆదాలను అభినందించిన నేతలు



**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లా పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం ఆయన జన్మదినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ నిరంజన్ బాబురెడ్డి, కోవూరు ఎఎంసి చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిలు, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మాం చేశారు. రానున్న రోజులలో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కె మల్లికార్జున, కె ప్రసాద్, రాజశేఖర్, ఎంపిటిసి సభ్యులు విజయసేనారెడ్డి, మోడే గుంట గ్రామ సర్పంచ్ వెంకటరమణారెడ్డి ఉన్నారు.

## పికెపాడులో ఎర్రచెరువు వేలంపాట

**అనంతసాగరం, అక్టోబర్25, ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు లోని ఎర్రచెరువుకు వేలంపాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నరేంద్ర తెలిపారు. నవంబరు 2వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు గ్రామ సచివాలయంలో వేలం పాట జరుగుతుందని ఆయన తెలిపారు. ఈవేలంపాటలో పాల్గొనేవారు 1,75,000రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనాలని ఆయన తెలిపారు.

## వింజమూరులో దీపావళి సంబరాలు

**వింజమూరు, అక్టోబర్25, ప్రభాతవార్త:** అమావాస్య చీకటిని పారద్రోలి తారాజువ్వల వెలుగుల్లో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా కుటుంబ సభ్యులందరూ సంతోషంగా సాయం సంధ్యవేళలో దీపాలు వెలిగించి కాకరవత్తులు వెలిగిస్తూ తారాజువ్వలను ఆకాశంలోకి వదులుతూ టపాకాయల శబ్ధాలతో చిచ్చుబుడ్డుల వెలుతుర్లో పిల్లలు దీపావళిని ఘనంగా జరుపుకున్నారు. టపాకాయల ధరలు ఈ ఏడాది ఆకాశాన్నంటినా పోటీపడి టపాకాయలను కొనుగోలుచేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం దీపావళికి ముందురోజుకానీ, అదే రోజుకానీ వర్షం ఆటంకపరిచేది ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో సంబరాలు మిన్నంటాయి .

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**వింజమూరు, అక్టోబర్25, ప్రభాతవార్త:** వింజమూరు బిసికాలనీ ప్రాధమిక పాఠశాలలోమధ్యాహ్న భోజనాన్ని మంగళవారం ఎంపిడిఒ స్వరూపరాణి, ఎంఇఒ మాలకొండల రావ్‌లు పరిశీలించారు. ముందుగా విద్యార్థులతో భోజన ఏర్పాట్ల గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో భోజన నిర్వాహణపై పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, పాఠశాలకు వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ అందజేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాల గురించి విద్యాబోధన గురించి తెలియజేయాలన్నారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ భోజన నిర్వాహకులపై పాఠశాల కమిటీ సభ్యుల ఫిర్యాదుమేరకు పరిశీలించామన్నారు. భోజన నిర్వాహకులు పనితీరును మెరుగుపరచుకోవాలని, విద్యార్థులకు ఇంకా మెరుగైన ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులపై వేదింపులు ప్రశ్నిస్తే మాపై నిందలు మోపడం విడ్డూరం




**కావలి, అక్టోబర్25, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులపై వేధింపులు ప్రశ్నిస్తే మాపై నిందలు మోపడం విడ్డూరంగా వుందని సి. ఐ. టి. యు, సి. పి. ఎం నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు. కావలి రైల్వేరోడ్‌లోని జర్నలిస్ట్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సి. ఐ. టి. యు, సి. పి. ఎం నాయకులు మాట్లాడారు. మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు నాగేశ్వరరావు, ఉమామహేశ్వరరావులు కార్మికులను వేధించి మస్టర్లు వేయకపోవడం జరిగిందన్నారు. ఈతప్పును ప్రశ్నిస్తే తమపైనే నిందలు వేయడం ఎంతవరకు సమంజసమన్నారు. వీరి పోకడలపై కావలి మున్సిపల్ కమీషనర్ బి. శివారెడ్డికి కావలి ప్రత్యేక అధికారి ఆర్. డి. ఒ శీనానాయక్‌లకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బందికి తమకు ఏంసంబంధం లేదని అలాంటి వారిని ఉసిగొల్పి నిందలు వేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. తాము ప్రజల పక్షం కార్మికుల పక్షంగా వుంటూ పోరాటం చేస్తున్నామన్నారు. ప్రజా పోరాటాలతోనే తేల్చుకుంటామని హెచ్చరించారు. పారిశుద్య పరిరక్షణ చర్యలు చేపట్టి పట్టనాన్ని పరిశుభ్రంగా వుంచేందుకు కార్మికులు పాటుపడుతుంటే వారిపట్ల దురుసుగా వ్యవహరించడం కక్షసాధింపు చర్యలు చేపట్టడం మంచిపద్దతి కాదన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్సులు వెంటనే ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈసమావేశంలో సి. ఐ. టి. యు గౌరవాధ్యక్షులు టి. పెంచలయ్య, సి. ఐ. టి. యు జిల్లా అధ్యక్షురాలు రెహనాబేగం నాయకులు పెంచలనరసయ్య, మధుసూధనరావు, కృష్ణమోహన్ మాట్లాడారు.

## మేనమామే తన ఇంటి స్థలంపై కబ్జాకు పాల్పడుతున్నాడు



**నెల్లూరు టౌన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** ఏ దిక్కు లేని తన ఇంటి స్థలాన్ని కబ్జా చేసేందుకు సొంత మేనమామే ఇబ్బందులు పెడుతున్నాడని విడవలూరు మండలం పార్లపల్లి గ్రామం రాళ్లమిట్టకు చెదిన కె. రాజేశ్వరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్‌లో ఆమె తన కూతురు నాగలక్ష్మీతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన 18 అంకణాల ఇంటి స్థలంలో తాను ఇల్లు నిర్మించుకుని ఈ మేరకు పంచాయతీ పన్నులు, విద్యుత్ చార్జీలు సుమారు పదేళ్లుగా చెల్లిస్తున్నానని, అయితే ఇటీవల తన మేనమామ ఈ స్థలంపై తనకే హక్కు ఉందంటూ స్థలం తనదేనంటూ ఖాళీ చేయమని ఒత్తిడి తెస్తున్నాడని, ఈ నేపథ్యంలో ఓ వైపు జేసీబీతో పడగొట్టారని, దీంతో తాను పోలీసులకు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన పోలీసులు మేనమామను మందలించినప్పటికీ ఏమాత్రం మార్పు రాలేదన్నారు. తిరిగి తాను పోలీసులను ఆశ్రయించానని, అయితే ఈ వివాదం సివిల్ కేసుల్లోకి వస్తుందని పోలీసులు చెప్పడంతో తాను వెనుదిరిగి వచ్చానన్నారు. తనకు న్యాయం చేయమని రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఏ మాత్రం ఫలితం లేదన్నారు. చివరకు జిల్లా కలెక్టరును కూడా కలిసి తనకు న్యాయం చేయమని కోరానన్నారు. తన తల్లిదండ్రులు చనిపోయాక వారి పేరు మీద ఉన్న పట్టాను నా పేరుతో మార్చడం జరిగిందన్నారు. తనకు ఏ ఆధారం లేదని, ఇప్పటికైనా జిల్లా కలెక్టరు స్పందించి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో

## రక్తదానం మరొకరికి ప్రాణదానం



**కావలి, అక్టోబర్25, ప్రభాతవార్త:** రక్తదానం మరొకరికి ప్రాణదానమని కావలి రెవెన్యూ డివిజినల్ అధికారి వి. కె శీనానాయక్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కావలి రెడ్‌క్రాస్ భవనంలో కావలి సబ్‌డివిజినల్ పోలీస్‌ల ఆద్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈశిభిరానికి ముఖ్యఅతిధిగా ఆర్. డి. ఒ హాజరై మాట్లాడారు. ఆపదలో వున్న వారికి రక్తం ఎంతో అవసరమన్నారు. ఇలాంటి రక్తదాన శిభిరాలు ఏర్పాటుచేసి రక్తదానం చేయడంవల్ల ఎంతో మంది ఆపదలో వున్న వారిని ఆదుకోవచ్చన్నారు. కావలి సబ్‌డివిజినల్ పోలీస్ అధికారులు ముందుకువచ్చి రక్తదాన శిభిరం ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. యువత, మహిళల్లో అవగాహన కల్పించి వారిచేత రక్తదానం చేయించడంలో ముఖ్యపాత్ర వహిస్తున్న కావలి సబ్‌డివిజినల్ పోలీస్ అధికారులను అయన ప్రశంశించారు. ఈకార్యక్రమంలో కావలి ఇన్‌చార్జ్ డి. ఎస్. పి కండే. శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ చైర్మన్ దాకారపు రవిప్రకాష్, జిల్లా కార్యదర్శి గందం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు దామిశెట్టి . సుధీర్‌నాయుడు, రూరల్ విలేజ్ డవలప్‌మెంట్ సొసైటి వ్యవస్తాపక అధ్యక్షుడు మద్దెల వెంకటేశ్వర్లు, సి. ఐలు ఎ. శ్రీ నివాసులు, సుధాకర్, రాజేష్, ఎస్. ఐలు వెంకట్రావ్, మాల్యాద్రి, ఆదిలక్ష్మి, చినబలరామయ్య, సుమన్, డాక్టర్ బెజవాడ. రవికుమార్, ఎ. ఎస్. ఐలు పోలీస్ సిబ్బంది రెడ్‌క్రాస్ వాలంటీర్లు రక్తదాతలు యువకులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదు రైతులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త:** వ్యవసాయం సాగు చేసే రైతులు ఈ పంట నమోదు చేసుకోవడం వలన వారికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని జిల్లా వ్యవసాయాధికారి సుధాకర్‌రాజు తెలిపారు. కోవూరు మండలంలోని చెర్లోపాళెం, ఇనమగుడు లేగుంటపాడు తదితర గ్రామాలలో ఇదే వరకు ఈ పంట నమోదు చేసిన రైతుల వివరాలను మంగళవారం ఆయన రివెరిఫికేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పంట నమోదు వలనప్రకృతి వైపరిత్యాల వలన ఏమైనా ఇబ్బంది కలిగితే రైతులు నష్టపరిహారం పొందెందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అదే విధంగా రైతు భరోసా తదితర పధకాలు పొందేందుకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారిణి ఇంద్రావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు చైతన్య, మోహరున్నీసా, శ్వేతలేఖ, శిరాషారాణి, నారాయణ రైతులున్నారు.


## ఈనెల 27 న క్రీడా ఎంపికలు

**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త:** కోవూరులోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 27 నుండి మండల స్థాయి క్రీడా ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి తెలిపారు. స్థానిక పాఠశాల సమావేశమందిరంలో ఆయన మాట్లాడుతు ఈనెల 27 వ తేదిన టెన్నికాయిట్ త్రోబాల్ , 28 వ తేదిన ఖోఖో , కబడీ, వాలిబాల్, 30 వ తేదిన అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయని అన్నారు. ఈ పోటీలో పాల్గొనే అండర్ -14 విభాగంలోని క్రీడాకారులు 31-12-2008, అండర్ 17 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 31- 12-2005 లోపు జన్మించి ఉండాలని అన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా పుట్టినతేది ధృవీకరణ పత్రం ఆధార్‌కార్డుతో హాజరు కావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరక్టర్ దేవిక, పిఇటి వెంకట సుబ్బమ్మలున్నారు.

## పిఆర్‌సి బకాయిలు వెంటనే విడుదల చేయాలి

**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త:** పాత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న పిఆర్‌సి బకాయిలను కరోవు బత్తెం బకాయిలను వెంటనే చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘం కోవూరు మండల శాఖ సర్వసభ్య సమావేశంలో మంగళవారం జరిగిన సమావేశంలో సంఘం అద్యక్షులు ఏ సుబ్బారావు, కార్యదర్శి జయరామయ్య డిమాండ్ చేశారు. స్థానిక బైనా సన్స్ కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రతి నెల 1 వ తేదిన విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ చెల్లించేలా ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని కోరారు. అదే విధంగా వీహెచ్‌ఎస్ పదకం సక్రమంగా నిర్వహణ లేనందున వృద్దులు చాలా మంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా రావాల్సిన డిఎలను వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సంఘం కోశాధికారి వెంకయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పరబ్రహ్మం సభ్యులున్నారు.

## 6 ట్రాక్టర్లు, జెసిబి సీజ్



**కోవూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త:** కోవూరు మండల ం పోతిరెడ్డిపాళెం పెన్ననది పరివాహా ప్రాంతంలో నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 ట్రాక్టర్లను, ఒక జెసిబిని కోవూరు ఎస్ఐ బి వెంకటేశ్వరరావు, పోలీస్ బృందంతోపాటు కలిసి ఆఖస్మికంగా దాడులు చేసి సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలను కోవూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

## జొన్నవాడ ఆలయ మూసివేత



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** దేశమంతా పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా జొన్నవాడ ఆలయాన్ని మూసివేశారు. మంగళవారం రోజు ఉదయం శ్రీవార్లకు నిత్యకైంకర్యాలు నిర్వహించి ఉదయం 9 గంటలకు ప్రధాన ఆలయంలోని శ్రీవార్ల సన్నిధి తలుపులు, ప్రధాన తలుపులున శాస్త్రోక్తంగా మూసివేశారు. లడ్డు, పులిహోర, ప్రసాద విక్రమ కౌంటర్ ఉచిత ప్రసాద వితరణ, అన్నదాన, నిత్య కల్యాణం, ఇతర అర్జితసేవలు శ్రీవార్ల దర్శనం అన్ని రద్దు చేశారు. ఆలయంలోని తారకేశ్వరస్వామి సన్నిధి, శ్రీకాశీఅన్నపూర్ణేశ్వరీ అమ్మవారి సన్నిధి, నవగ్రహాలు ప్రాకారదేవత సన్నిధిలు, అన్ని ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు పర్యవేక్షణంలో ఆలయఅర్చకులు, వేదపండితులు పురోహితులు, శాస్త్రోక్తంగా మూసివేశారు. 26వ తేది బుధవారం ఉదయం ఆలయశుద్ధి, సంప్రోక్షణ చేసి భక్తులకు స్వామి అమ్మవార్ల పునఃదర్శనం కల్పించడం జరుగు తుందని చెప్పారు.

## కామాక్షితాయికి ప్రత్యేక పూజలు



**బుచ్చి అక్టోబర్ 25 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో సోమవారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పుష్పాలంకరణ నిర్వహించారు. ఉభయకర్తలుగా గుండ్లపాళెంకి చెందిన ఉయ్యాల మల్లికార్జునరావు, రాజేశ్వరీ వ్యవహరించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు గ్రామోత్సవం నిర్వహించారు. స్వామి అమ్మవారు పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సచివాలయంలో ఉద్యోగులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అన్ని రకాల కార్యదర్శులు విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్ర స్థాయి వరకు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కమిషనర్ డి.హరిత ఆదేశించారు. స్థానిక 26/1 టీచర్స్ కాలనీ, 26/2 చంద్రమౌళి నగర్, 26/3 రెవెన్యూ కాలనీ సచివాలయాలను కమిషనర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీలించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనాలన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ చేశారా అని విచారించారు. కమర్షియల్ ఆస్తి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశించారు. కార్యదర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతి రోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచించారు.

## సచివాలయం ఉద్యోగులకు నివాళులు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో అశువులు బాసిన సచివాలయం ఉద్యోగులు తూర్పు గోదావరి జిల్లా తునిలో పని చేస్తున్న హార్టికల్చర్ సెక్రటరీ సుభాష్ చంద్రవర్మ, కడప జిల్లా బద్వేలులో పని చేస్తున్న శానిటరీ సెక్రటరీ రణధీర్ నాయక్‌లకు శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలోని స్థానిక భవనంలో ఆదివారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్, నాయకులు దారా సురేష్, హరీష్‌రెడ్డిలు మాట్లాడుతూ మా సచివాలయంలో ఉద్యోగుల పట్ల అధికారులు స్నేహపూర్వకంగా ఉండాలన్నారు. చనిపోయిన సచివాలయం ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ద్వారా ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు బాలకృష్ణ, సతీష్‌రెడ్డి, మురళీకృష్ణ, గంగాధర్, మల్లికార్జున రమణ, వెంకటేశ్వర్లు, మురళీరెడ్డి, రమేష్, వెంకటేష్, లక్ష్మీ, నితీష, నీరజ, ఐశ్వర్యరాయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు పట్టాలు దాటుతూ మహిళ మృతి



కావలి రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త : రైలు పట్టాలు దాటూతూ మహిళ మృతి, కొండాపురం తూర్పు పాళెంనకు చెందిన బండ్లమూడి కొండమ్మ మృతి చెందటం జరిగింది. రైల్వేపోలీ సుల సమా చారం మేరకు తూర్పు పాళెంనకు చెందిన బండ్ల మూడి కొండమ్మ మంగ ళవారం ఉదయం పినాకిని ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళుటకు కావలి రైల్వేస్టేషన్ ఫ్లాట్ ఫామ్‌కు వచ్చేందుకు, ఉదయగిరి బ్రిడ్జి క్రింద నుండి రైల్వేట్రాక్ దాటుతుండగా ఆఫ్ లైన్‌లో వెళ్ళు తున్న, తిరుపతికి వెళ్లే ఏసిడబల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్ తగిలి రక్త గాయాలతో, అక్కడిక్కడే మృతి చెందటం జరిగింది. రైల్వే పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**ప్రయాణికులకు కావలి రైల్వే పోలీసుల విజ్ఞాప్తి :** ప్రజలు షార్ట్‌కట్ మార్గాలను ఎంచుకోవడం వల్ల తమతమ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, ఉదయగిరి బ్రిడ్జీ క్రింద రైల్వే ప్రమాదాలను నివారించుట కొరకు ఏర్పాటు చేసిన గోడను మరీ పగలగొట్టి, నిర్లక్ష్యంగా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, కావున రైల్వే ట్రాక్‌ను దాటకుండా సురక్షతమైన మార్గాని, ఉపయోగించుకోవాలని, రైల్వేట్రాక్‌ను దాటడం నిషేధకంగా తెలియజేశారు.

## కండలేరులో 53.81 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు 25 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో మంగళవారం ఉదయానికి 53.81 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1130 క్యూసెక్కుల నీరు వస్తుండగా వరదనీటి రూపేణా 500 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1630 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వుండగా జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 50 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1725 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.

## కోనలో వైభవంగా నరకచతుర్ధశి వేడుకలు



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు 24 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో నరకచతర్ధశి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి రథోత్సవం, నరకాసురవధ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరకాసురుని గుడ్డబొమ్మను తయారు చేసి ఆలయ అర్చకు స్వాములుబాణాలు వేస్తూ నరకాసూరుని సంహరించే కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.

## గ్రహణంతో కోనలో శ్రీవారి ఆలయం మూసివేత



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు 25 ప్రభాతవార్త** సూర్య గ్రహణం కారణంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారిఆలయాన్ని మంగళవారం ఉదయం గం.840కి ఆలయ అర్చక స్వాములు మూసివేశారు. ఈ సందర్భంగా స్వామి వారిప్రధాన ద్వారానికి తాళం వేశారు. తిరిగి సాయంత్రం 7 గంటలకు ఆలయం తీసి ఆలయాన్ని శుద్ధి చేసి నిత్యకైంకరానయలఅనంతరం భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతించారు.

## రాపూరు అయ్యప్ప స్వామి ఆలయంలో నేటి నుండి అన్నదానం



**రాపూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త** రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా బుదవారంనుండి అనగా 26వ తేది నుండి ప్రతి నిత్యం మద్యాహ్నం మాలాధారణ చేసిన అయ్యప్ప స్వాములకుఅన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. దాతల సహాయంతో ప్రతి నిత్యం మద్యాహ్నం ఈ అన్నదానకార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. 41 రోజుల పాటు దాతల సహాయంతో ఈ అన్నదాన కార్యక్రమంవుంటుందన్నారు. దీంతో పాటు కార్తీక మాసంలో ప్రతి నిత్యం స్వామి వారి సన్నిదిలో గోత్రనామాలతో పూజలు, సాయంత్రం శ్రీ మహావిష్ణువు స్వామి వారి ధ్వజస్థంబం వద్ద కార్తీక (శిఖర) దీపం వెలిగించడం జరుగుతుందని చెప్పారు. నవంబరు నెల 1వ తెది కోటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకోని ఆలయం వద్ద సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతం, మూడవ కార్తీక సోమవారం సందర్భంగా నవంబరు 14వ తేది శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారికిఉదయం ప్రత్యేక అభిషేకం, హోమం, సాయంత్రం స్వామి వారికి మకరపూజ, పదునెట్టాం బడి, జ్యోతి ప్రజ్వలనకార్యక్రమం వుంటుందన్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న ఈ పూజాకార్యక్రమాలకు దాతలు సహకరించాలనివారుకోరారు. మరిన్ని వివరాలకు పోన్‌నెం. 9440979262, 9912150744, 9177559789 లో సంప్రదించాలన్నారు.

## రేపు రాపూరులో మండల స్థాయి క్రీడా ఏంపికలు

**రాపూరు, అక్టోబరు 25 ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం అనగా అక్టోబరు 27 వ తేదిమండల స్థాయిలో క్రీడలకు సంబందించి ఏంపికలు నిర్వహించన్నుట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గోనే బాల, బాలకలు14 సంవత్సరాలు నిండి 17 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వుండాలన్నారు. 14 సంవత్సరాల విభాగానికి సంబందించి 2009 జనవరి 1 తరువాత జన్మించి వుండాలని, 17 సంవత్సరాల విభాగానికి సంబందించి 2006 జనవరి 1 తరువాత జన్మించి వుండాలన్నారు. ఈ పోటీలలో పాల్గోనే విద్యార్థులు ఎంపికకు హజరయ్యే సమయంలో వారి వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికేట్, తీసుకోని రావాలని తెలిపారు. ఈ ఎంపికలకు మండలంలోని ప్రవేటుపాఠశాలల విద్యార్థులు కూడా హజరు కావచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.ధయాకర్ రావు తెలిపారు. మరిన్నివివారలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి. రమేష్ 9440196596, యం. ధశయ్య 8500401148లో సంప్రదించాలని కోరారు.

## ప్రజారోగ్య పరిరక్షణకు కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు25 ప్రభాతవార్త** ప్రజారోగ్య పరిరక్షణకు తనవంతు కృషి చేస్తున్నామని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాతవెల్లంటి గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో జ్వరాలు ఎక్కువగా ఉంటుండడంతో వివిద హాస్పటల్స్ యాజమాన్యాలతో సంప్రదించి వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మరోవైపు పారిశుధ్య నిర్వహణ పెంపుకు చర్యలు తీసుకున్నామన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజారోగ్యం కుదుటపడేందుకు సహకరించాలని కోరారు.

## వేదగిరి ఆలయం మూసివేత



**నెల్లూరురూరల్, అక్టోబరు25 ప్రభాతవార్త** నెల్లూరురూరల్ మండలం నరసింహ కొండపై వేంచేసి ఉన్న ఆదిలక్ష్మీదేవి సమేత శ్రీవేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సూర్యగ్రహణం సందర్భంగా మంగళవారం మూసివేశామని ఆలయ చైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ముఖ్యకార్యనిర్వహణాధికారి గిరిక్రిష్ణ, ఆలయ ప్రధానార్చకులు భాస్కరాచార్యులు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రహణం సందర్భంగా వివిద సేవలు కైంకర్యాలను రద్దు చేశామన్నారు. గ్రహణానంతరం రాత్రి ఏడు గంటలకు ఆలయ శుద్ధి అనంతరం అబిషేకం, నైవేద్యం, ఏకాంతసేవ నిర్వహి స్తామని వివరించారు. భక్తులకు అన్ని మౌళిక సదుపాయాలు చేకూర్చేందుకు ప్రణాళికాబద్దంగా కృషి చేస్తున్నామన్నారు.

## ఆశలు రేకెత్తిస్తున్న " సీపా జిఐ స్కాంపి " రొయ్యలు



**ఇందుకూరుపేట అక్టోబర్ 25 ప్రభాతవార్త** గత ఏడాది క్రితం వచ్చిన వరదలకు ఒక్క ఇందుకూరుపేట మండలంలోనే సుమారు 150 కోట్లు ఆక్వారైతులు నష్టపోయారు. కోలుకోలేని పరిస్థితులలో ఆక్వా రైతులు నష్టపోయారు. రోజురోజుకి ఆక్వారంగంలో పెనుమార్పులు రావడంరొయ్యల మందుల ధరలు అధికంగా పెరగడం డిమాండ్ వున్నా రేటు లేకపోవడం నాణ్యతలేని సీడు వల్ల రొయ్యపిల్లలు పెరిగే కాలవవ్యధి పెరిగి పోవడంతో వీటన్నంటికితో ఆక్వారైతులు తీవ్రంగా నష్టపోయారు. ఆక్వారైతులకు వరంలా అతి తక్కువ సమయంలో వ్యాధులు లేకుండా ఆదాయాన్ని సమకూర్చే విధంగా నూతన రొయ్యపిల్లలు బరిస్సా, భువనేశ్వర్‌లోని సీపా ద్వారా ఉత్పత్తి అయిన " సీపా జిఐ స్కాంపి " ఆక్వారైతుల పాలిటి బంగారంలా మారింది. వీటిపై అవగాహన భరోసా రెండు సంబంధిత హ్యాచరి నిర్వాహకులు కల్పిస్తున్నారు. ఒక ఏకరాకి మేల్స్ 20 వేలు, ఫీమేల్స్‌కి ఏకరాకి 50 వేలు ప్యాకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. రైతులు దీనిపై ఆసక్తి చూపిస్తున్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయం మూత



**సంగం అక్టోబర్ 25 ప్రభాతవార్త** విడవలూరు మండలంలోని శ్రీకామాక్షిదేవి సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానాన్ని ఆలయ అధికారులు మంగళవారం సూర్యగ్రహణం కారణంలో మూసివేశారు. సాయింత్రం ఆలయ శుద్ధి సంప్రోక్షణ చేసి స్వామి వారిని నివేదన సమర్పించనున్నట్లు తెలిపారు.

## న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదు



**చేజర్ల, అక్టోబర్25, ప్రభాతవార్త:** మండలంలో రెవెన్యూపరమైన సమస్యలపై ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని వారు స్పందించి న్యాయం చేసేవరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం చేజర్ల తహసిల్దార్ కార్యాలయం ఎదుట టెంట్‌వేసి నిరాహారదీక్షలో పాల్గొన్నారు. మండలంలోని మాము దూరు, వావిలేరు, చిత్తలూరు, గొల్లపల్లి, తూర్పుకంభంపాడు గ్రామాల్లో సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చినా రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంతో జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రాలు అందించామన్నారు. కలెక్టర్ ఆదేశాలను సైతం భేఖాతరు చేయడంతో రిలే నిరాహారదీక్షలు చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులకు తలొగ్గి సమస్యల పరిష్కారంలో పట్టీపట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోరుతూ ఈ రిలే దీక్షలను ప్రారంభించామని, సమస్యలు పూర్తిగా పరిష్కరించేంతవరకు దీక్షలు ఆపబోమని ఆయన పేర్కొన్నారు. తహసిల్దార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నేతలు కుంకుబాలయ్య, బత్తల కృష్ణయ్య, తెల్లబాటి వెంకటరామానాయుడు, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

## గ్రహణం సందర్బంగా మూతపడ్డ ఆలయాలు







**నెల్లూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త-హరనాధపురం** పాక్షిక సూర్యగ్రహణం సందర్భంగా మంగళవారం నగరంలోని అన్ని హిందూ దేవాలయాలు మూతపడ్డాయి. ప్రధాన ఆలయాలయిన దర్గామిట్టలోని శ్రీరాజ రాజేశ్వరి ఆలయం, రంగనాయకుల పేటలోని శ్రీతల్పగిరి రంగనాథస్వామి ఆలయం, మూలాపేటలోని శ్రీభువనేశ్వరి సమేత శ్రీమూలస్థానేశ్వరస్వామివారి ఆలయం, శ్రీఇరుకళల పరమేశ్వరిఆలయం, స్టోన్‌హౌస్‌పేట శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంతోపాటు పలు ఆలయాలు మద్యాహ్నం 2గంటలనుండి సాయంత్రం 7గంటల వరకు మూసివేశారు. ఉదయం ఆయా ఆలయాలలో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించిన అర్చకస్వాములు గర్భాలయం, ఆలయ ప్రధాన ద్వారాలను మూసివేశారు. సాయంత్రం 7గంటల సమయంలో గ్రహణంవీడిన అనంతరం ఆలయాలలో శాస్త్రోక్తంగా శుద్ధిచేసి సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. దీపావళి అమావాస్యను పురస్కరించుకుని పూజలు నిర్వహించి తిరిగి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.

## రాహువు స్వామి కల్యాణం



**విడవలూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త విడవలూరు** మండలంలో ముదివర్తి గ్రామంలో పెన్నా నది తీరాన వెల సియున్న భూమండలం చక్రవర్తి శ్రీ జే ష్టాలక్ష్మీసమేత శనీశ్వర చక్రవర్తి యొక్క పుణ్యక్షేత్రం లో లోక కళ్యా ణార్థం నాగవల్లి, నాగకన్య, సమేత రాహుస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వ హించారు. అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజ లు, గణపతి పూజ పితృనివేదన గోపూజ, కాలబైరవ స్వామికి పూజ, శనీశ్వర స్వా మి వారికి తైలా భిషేకం నిర్వహించారు. అనంతరం గ్రహణ కాలం సమయంలో గ్రహణ పూజలు, హోమాలు, నిర్వహించారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## 5వ తరగతి విద్యార్థికి సన్మానం



**ఆత్మకూరు, అక్టోబర్24, ప్రభాతవార్త:** ఆత్మకూరులోని ఎల్‌ఆర్‌పల్లి లో 5వ తరగతి చదువుతున్న సారా వెంకటవిగ్నేష్ అనే విద్యార్థి కావలిలో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్, ఫైటింగ్ పోటీల్లో రెండు స్వర్ణ పథకాలను సాధించారు. దీంతో ఈ విద్యార్థిని స్థానిక వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి, ఆపాఠశాల ఉపాధ్యాయులు, ఆటల గురువులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమ వార్డుకు చెందిన విద్యార్థి విగ్నేష్ రాష్ట్రస్థాయిలో రెండు స్వర్ణపథకాలు సాధించడం నిజంగా అభినందనీయమనానరు. ఆ విద్యార్థికి కావాల్సిన వసతులు తాను అందిస్తానన్నారు. పలువురు పాధ్యాయులు, పట్టణ వాసులు చిన్నారిని అభినందించి సన్మానించడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందించారు. ఈకార్యక్రమంలో విద్యార్థి తాతయ్య కరటంపాడు హైస్కూల్ హెడ్మాస్టర్ తోట శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణరావ్, విద్యార్థి కోచ్ వాసు, మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.